# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంపుటి : 3 సంచిక : 310 ఆదివారం 29 మార్చి 2026 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri



News Portal Designing
Epaper Designing & Web Hosting
Vn Media
+91 8099779988
vntelugudaily@gmail.com


## అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్



- 'తొలి ముద్ద'ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌ను ప్రారంభించిన సీఎం
- రెడీ టూ కుక్ ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనున్న ప్రభుత్వం
- అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ 'తొలి ముద్ద'ను ప్రభుత్వం ప్రారంభించింది. అసెంబ్లీ కమిటీ హాల్?లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ స్కీమ్?లో భాగంగా అంగన్‌వాడీ చిన్నారులకు రెడీ టూ కుక్ ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్‌గా ప్రభుత్వం అందించనుంది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్‌కు మొబైల్ ఫోన్‌లను రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతా - మిగతా 3లో



## ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏఐ టెక్నాలజీ

- అనర్హులను ఇట్టే పట్టేస్తోందిగా
- కామారెడ్డి జిల్లాలో 12,021 ఇళ్లు మంజురు
- జాబితాలో వంద మంది అనర్హులు
- బోగస్‌లకు చెక్ పెట్టేందుకు ఏఐ వాడకం
- గతంలో లబ్ధి పొందినవారికి మళ్లీ ఇందిరమ్మ ఇళ్లు

హైదరాబాద్

పేదవారి కోసమని అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కొంతమంది దుర్వినియోగం చేస్తున్నారు. తమకు ఇళ్లు లేదని చెప్పి అధికారుల కళ్లు గప్పి వారి పేరిట ఇళ్లు మంజూరు అయ్యేలా చేసుకున్నారు. దీని ద్వారా అర్హులైన వారికి ఈ పథకం అందకుండా పోతుంది. - మిగతా 3లో

## అక్రమ మైనింగ్‌లపై సభలో దుమారం

- సీబీసీఐడీ విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి
- మైనింగ్ అంశంపై దద్దరిల్లిన శాసనసభ
- అక్రమ మైనింగ్‌పై సీబీసీఐడీ విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి
- 2014 జూన్ నుంచి మైనింగ్‌పై విచారణకు ఆదేశిస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటన
- పద్దులకు శాసనసభ ఆమోదం
- "అక్రమ మైనింగ్ విచారణకు ఈ ప్రభుత్వం సిద్ధం
- గంగుల కమలాకర్, వద్దిరాజు రవిచంద్ర మైనింగ్‌పై విచారణ జరిపించేందుకు సిద్ధం



హైదరాబాద్

మైనింగ్ అంశంపై శాసనసభ దద్దరిల్లింది. పద్దులపై చర్చలో భాగంగా గనుల అంశంపై హరీశ్‌రావు మాట్లాడుతూ మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. పొంగులేటిని ఉద్దేశిస్తూ హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మండిపడిన మంత్రులు పదేళ్ల అక్రమాలను ప్రస్తావించారు. బీఆర్ఎస్ సభ్యులు వెల్‌లో బైఠాయించి నినాదాలు చేపట్టగా ఈ క్రమంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారు. 2014 జూన్ 2 నుంచి అక్రమ మైనింగ్‌పై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. పద్దులపై చర్చలో భాగంగా అసెంబ్లీలో మైనింగ్ అంశం తీవ్ర దుమారం రేపింది. - మిగతా 3లో

### ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు ప్రభుత్వ నిర్ణయం

మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను సమీక్షించామన్న సీఎం రేవంత్ రెడ్డి

మెట్రో ఫేజ్-2బీ 86.1 కి.మీ మేర నిర్మాణం కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాం

## డబుల్- ఇంజిన్ విధానం ద్వారా ఇది సాధ్యం!



- పశ్చిమాసియా ఉద్రిక్తతలను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోంది
- నోయిడా ఫేజ్-1 విమానాశ్రయాన్ని ప్రారంభించిన మోదీ
- యువతకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని హామీ
- "సమాజ్‌వాదీ పార్టీ నోయిడాను దోపిడీకి ఏటీఎంలా మార్చింది
- కానీ నేడు బీజేపీ ప్రభుత్వ హయాంలో యూపీ అభివృద్ధికి చోదక శక్తిగా మారుతోంది



## దీదీ చేసేవన్నీ 'విక్టిమ్ కార్డ్' రాజకీయాలు

- టీఎంసీ ప్రభుత్వంపై ఛార్జ్ షీట్ విడుదల చేసిన అమిత్ షా
- మమతా బెనర్జీ బాధితురాలిగా నటిస్తున్నారంటూ ఎద్దేవా

## తమిళనాడులో డీఎంకే 164, కాంగ్రెస్ 28 స్థానాల్లో పోటీ

ఇతర మిత్రపక్షాలకు 42 సీట్లు కేటాయింపు

164 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన డీఎంకే





## కశ్మీరీ పండిట్ల భూములను తిరిగి వారికే ఇచ్చేశాం

కశ్మీరీ పండిట్ల 466.15 ఎకరాలకు కబ్జాల నుంచి విముక్తి

కబ్జా చేసిన వారిపై ఎఫ్ఐఆర్‌ల నమోదు

అసలైన హక్కుదారులకు అప్పగింత

# అమరావతికి చట్టబద్ధత



## ఏపీ శాసనసభ ఆమోదం

- తీర్మాన ప్రతిని కేంద్రానికి పంపిన శాసనసభ
- రాజధానికి రైతులు ఇచ్చింది భూములు కాదు రాష్ట్రానికి భవిష్యత్తు

అమరావతి

అమరావతికి చట్టబద్ధత కోసం కేంద్రాన్ని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానానికి ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా అమోదించింది. ఇందు కోసం శనివారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగానే విభజన చట్టం సెక్షన్--5(2)ను సవరించాలని కోరుతూ ఎట్ అమరావతి అనే పదాన్ని చేర్చాలంటూ అసెంబ్లీ తీర్మానం. సీఆర్డీఏ నోటిఫై చేసిన ప్రాంతాలకు కూడా రాజధాని పరిధి వర్తింప చేసేలా చట్ట సవరణ కోరుతూ తీర్మానం. రాజ్యసభ ఛైర్మన్, లోక్ సభ స్పీకర్, కేంద్ర హోమ్ మంత్రికి అమరావతిని రాజధానిగా చట్టబద్ధత కోరుతూ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పంపారు. అదేవిధంగా తీర్మానం కాపీలను కేంద్ర హోం - మిగతా 3లో



## వైఎస్సార్సీపీ మళ్లీ రాదు వచ్చినా ఏం చేయలేదు

- రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు
- ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలుచుకుంటే బాధేస్తోంది
- అమరావతి తీర్మానంపై అసెంబ్లీలో మాట్లాడిన పవన్ కల్యాణ్

అమరావతి

భారతదేశ భౌగోళిక స్వరూపాన్ని మార్చిన తెలుగువారికి ఇప్పుడు శాశ్వత రాజధాని రూపం లేకపోవటం బాధాకరమని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అమరావతి తీర్మానంపై మాట్లాడిన పవన్ కల్యాణ్, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం నుంచి అమరావతికి జగన్ చేసిన అన్యాయం వరకూ వివరించారు. ప్రభుత్వం మారిన తర్వాత అమరావతిపై - మిగతా 3లో

### పొరపాటున ఏ తుగ్లక్ వచ్చినా

## అమరావతిని మార్చలేరు

రాజధాని అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారాయి

కియా పరిశ్రమ వచ్చాక అనంతపురం ఐదో స్థానంలోకి వచ్చింది

హార్టికల్చర్ ద్వారా రాయలసీమ అభివృద్ధి



అమరావతి

భవిష్యత్తులో ఏ తుగ్లక్ లాంటి వ్యక్తి వచ్చినా రాజధానిగా అమరావతిని మార్చలేని విధంగా రక్షణ కల్పిస్తున్నామని మంత్రి లోకేశ్ అన్నారు. అమరావతి ఏకైక రాజధానిగా అన్ని జిల్లాల సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. అమరావతిపై నేటి తీర్మానం ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు శాస్వత పునాది వేసి, వారి ఆశలకు రెక్కలు తొడుగుతోందని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే సమావేశం అంటూ జై అమరావతి అని సభలో లోకేశ్ నినదించారు. ఏపీకి, అమరావతికి జగన్ అనుకూలమో వ్యతిరేకమో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వాలు కొనసాగుతూ, అభివృద్ధిని కూడా కొనసాగిస్తాయని కానీ వైఎస్సార్సీపీ మాత్రం రాష్ట్రాన్ని తీవ్రంగా విధ్వంసం చేసిందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు, ముఖ్యంగా జెన్‌జీ తరం గుర్తించుకోవాలని సూచించారు. జగన్ ఉంటే ఏపీకి రామని పెట్టుబడిదారులు చెబుతున్న విషయాన్నీ యువత గమనించాలన్నారు. రాజధానిగా అమరాతిని అభివృద్ధి చేయడంతో పాటు అన్ని జిల్లాలను - మిగతా 3లో

# డబుల్- ఇంజిన్ విధానం ద్వారా ఇది సాధ్యం!

పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచం ఆందోళన చెందుతున్న తరుణంలో, భారత్ మాత్రం ఆ సంక్షోభాన్ని పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని మోదీ తెలిపారు. నిత్యావసరాల కొరత వల్ల ప్రపంచమంతా ఆందోళన చెందుతున్నా, ఆ భారం సామాన్య కుటుంబాలతోపాటు రైతులపై పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ మేరకు నోయిడా ఫేజ్?-1 విమానాశ్రయాన్ని శనివారం ప్రారంభించిన మోదీ, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. "సమాజ్‌వాదీ పార్టీ నోయిడాను దోపిడీకి ఏటీఎంలా మార్చింది, కానీ నేడు బీజేపీ ప్రభుత్వ హయాంలో యూపీ అభివృద్ధికి చోదక శక్తిగా మారుతోంది. డబుల్- ఇంజిన్ విధానం ద్వారా ఇది సాధ్యమైంది" అని అన్నారు. 2004 నుంచి 2014 వరకు నిలిచిపోయిన విమానాశ్రయ ప్రాజెక్టును ఆలస్యం చేసినందుకు కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలను ఆయన విమర్శిస్తూనే, చివరకు దానికి శంకుస్థాపన చేసి, కార్యరూపం దాల్చినందుకు బీజేపీ -ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రశంసించారు.

"గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం, గత ఉత్తర్?ప్రదేశ్ ప్రభుత్వం ఈ విమానాశ్రయానికి శంకుస్థాపన చేయడానికి కూడా అనుమతించలేదు. 2004 నుంచి 2014 వరకు ఇది ఫైళ్లలోనే మరుగునపడిపోయింది. సమాజ్‌వాదీ పార్టీ ఉత్తర్?ప్రదేశ్‌లో ఏ పనీ జరగనివ్వలేదు. కానీ బీజేపీ - ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శంకుస్థాపన జరిగింది, ఇప్పుడు విమానాశ్రయాన్ని ప్రారంభిస్తున్నాం.



అంతేకాకుండా, దేశంలోని రెండు ప్రధాన సరుకు రవాణా కారిడార్లు దాద్రీలో కలుస్తాయి, దీనివల్ల ఈ ప్రాంతానికి అనుసంధానం మెరుగుపడుతుంది" అని ఆయన అన్నారు.

### మూఢనమ్మకాలు, రాజకీయ భయం కారణంగా!

"ఈ ప్రాజెక్టులన్నీ ఉత్తర్?ప్రదేశ్ అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ప్రకాశవంతమైన ఉదాహరణ. సెమీకండక్టర్ ఫ్యాక్టరీ భారతదేశాన్ని సాంకేతికతలో 'ఆత్మనిర్భర్'గా తీర్చిదిద్దుతోంది. మీరట్ మెట్రో, నమో భారత్ రైలు వేగవంతమైన, స్మార్ట్ కనెక్టివిటీని అందిస్తున్నాయి. ఇక నోయిడా విమానాశ్రయం ఉత్తర భారతదేశం మొత్తాన్ని ప్రపంచానికి అనుసంధానిస్తోంది," అని ప్రధాని మోదీ అన్నారు. మూఢనమ్మకాలు, రాజకీయ భయం కారణంగా ఒకప్పుడు నోయిడా ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని పేర్కొంటూ, ఆ ప్రాంతం ఎదుర్కొన్న గత సవాళ్లను ప్రధానమంత్రి గుర్తుచేసుకున్నారు .

### చాలా సంతోషంగా ఉన్నా!

"నోయిడాలో ఎక్కడ చూసినా ఉత్సాహభరితమైన, శక్తివంతమైన యువత కనిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ తమ భవిష్యత్తుకు కొత్త అవకాశాలు ఇస్తుందని ఈ యువతకు తెలుసు. ఈ రోజు మనం వికసిత్ యూపీ, వికసిత్ భారత్?లో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నాం. దేశంలో అత్యధిక అంతర్జాతీయ విమానాశ్రయాలు కలిగిన రాష్ట్రాల్లో ఉత్తర్?ప్రదేశ్ ఒకటిగా నిలిచింది. ఈ విమానాశ్రయానికి శంకుస్థాపన చేసి, దానిని ప్రారంభించే అవకాశం నాకు లభించినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఈ విషయాన్ని మీ అందరితో పంచుకుంటున్నాను. నన్ను ప్రతినిధిగా ఎన్నుకున్న రాష్ట్రం ఇకపై గొప్ప విమానాశ్రయంతోనే గుర్తింపు పొందుతుంది" అని తెలిపారు.

### యువతకు కొత్త అవకాశాలు

"ప్రారంభోత్సవం జరిగిపోయిందా? లేదు. ఇక్కడ ఉన్న మీరందరూ ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని నేను కోరుకుంటున్నాను. దయచేసి మీ మొబైల్ ఫోన్‌లను బయటకు తీయండి, ఫ్లాష్‌లైట్‌ను ఆన్ చేయండి, మీరే దీనిని ప్రారంభిస్తారు. నోయిడాలోని విమానాశ్రయం ఆగ్రా, మథుర, అలీగఢ్, గాజియాబాద్, మీరట్, ఇటావా, బులంద్‌షహర్, ఫరీదాబాద్ వంటి ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. ఇది పశ్చిమ ఉత్తర్?ప్రదేశ్‌లోని రైతులకు, చిన్న పరిశ్రమలకు, యువతకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది" అని తెలిపారు.

# దీదీ చేసేవన్నీ 'విక్టిమ్ కార్డ్' రాజకీయాలు

బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. మమత ఎప్పుడూ బాధితురాలిగా (విక్టిమ్ కార్డు పొలిటిక్స్?) నటిస్తుంటారని ఆరోపించిన ఆయన, దీదీ ఎత్తుగడలను బంగాల్ ప్రజలు ఇప్పుడు బాగా అర్థం చేసుకున్నారని అన్నారు. శనివారం అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై ఛార్జిషీటు విడుదల చేస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "మమత బెనర్జీ ఎప్పుడూ బాధితురాలిగా నటిస్తూ రాజకీయాలు చేస్తుంటారు. కొన్ని సార్లు ఆమె కాలు విరగ్గొట్టుకుంటారు. మరికొన్ని సార్లు తలకు కట్టుకుంటారు. కొన్ని సార్లు అనారోగ్యానికి గురవుతారు. ఆపై మళ్లీ ఎన్నికల సంఘం ముందు నిలబడి ఆ సంస్థను దూషిస్తూ నిస్సహాయతను ప్రదర్శిస్తుంటారు. కానీ ఇప్పుడు ఈ విక్టిమ్ కార్డు రాజకీయాలను బంగాల్? ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారు. అదే విషయాన్ని ఆమెకు చెప్పడానికి నేను ఇక్కడకు వచ్చాను. "

### ఎస్ఐఆర్ విషయంలోనూ!

"ఇక ఎస్ఐఆర్ విషయానికి వస్తే, కేవలం బంగాల్‌లోనే న్యాయాధికారులను నియమించారు. దేశంలో మరెక్కడా ఇలాంటి పరిస్థితి కనిపించలేదు. దీనికి కారణం ఏమిటో బంగాల్ ప్రజలకు మమతా బెనర్జీ సమాధానం చెప్పాలి. ఆమె ఎస్ఐఆర్‌పై ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఈ రోజు నేను బంగాల్ ప్రజలను అడుగుతున్నాను. దేశంలోకి చొరబడినవారు బంగాల్ భవిష్యత్?ను నిర్ణయించేందుకు మనం అనుమతించాలా నేను ఒక విషయం స్పష్టం చేయాలని



అనుకుంటున్నా, ఓటర్ల జాబితా నుంచే కాదు, దేశం నుంచి కూడా చొరబాటుదారులను వెళ్లగొట్టడమే బీజేపీ పార్టీ అజెండా" అని అమిత్ షా తేల్చిచెప్పారు.

### బంగాల్‌లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే!

'మే 6న బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది. అంతేకాదు 45 రోజుల్లోగా సరిహద్దు వెంబడి కంచె వేయడానికి అవసరమైన భూమిని రాష్ట్ర బీజేపీ సర్కార్, కేంద్ర ప్రభుత్వానికి అందిస్తుంది. మేము కచ్చితంగా అక్రమ చొరబాట్లను అరికడతాం' అని అమిత్? షా పేర్కొన్నారు.

బంగాల్‌లోని ఓబీసీ కేటగిరీలో 77 వర్గాలను మమతా బెనర్జీ చేర్చారు. అందులో 75 ముస్లిం వర్గాలేనని అమిత్? షా విమర్శించారు. ఇక ఇతర వర్గాలేవీ మిగిలి లేవా? ఓబీసీ హోదాను ఇకపై మతం ఆధారంగా నిర్ణయించాలా? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాదు ఈ పరిస్థితి ఎక్కువ కాలం కొనసాగదని పేర్కొన్నారు.

### నిరుద్యోగులకు వయోపరిమితి పెంపు

బీజేపీ అధికారంలోకి రాగానే, రిక్రూట్?మెంట్ కుంభకోణాల వల్ల ఏజ్ లిమిట్ దాటిపోయిన యువతకు 5 ఏళ్లపాటు వయోపరిమితి సడలింపు ఇస్తామని అమిత్? షా హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వ హయాం పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపడతామన్నారు. ముఖ్యంగా యువతకు ఎస్ఎస్?సీ నియామకాల్లో అవకాశం కల్పిస్తామని అన్నారు.

### టీఎంసీని ఓడించాలి!

బంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి, బీజేపీ రాష్ట్ర అధ్యకుడు సమీక్ భట్టాచార్యతో కలిసి, అమిత్? షా కోల్?కతాలో టీఎంపీ ప్రభుత్వంపై శనివారం ఛార్జిషీటు విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో బంగాల్ ప్రజలు భయం, విశ్వాసాల్లో ఏదో ఒకదానిని ఎంచుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. టీఎంసీ అధికారంలోకి రావడానికి అబద్ధాలు, భయం, హింస మూలాధారాలుగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. దానికి వ్యతిరేకంగా బీజేపీ 2011 నుంచి పోరాడుతోందని అన్నారు. బంగాల్? నుంచి టీఎంసీని తొలగించాలని ప్రజలను ఆయన కోరారు. ఈసారి రాష్ట్రంలో బీజేపీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా, బంగాల్‌లో రెండు దశల్లో అంటే ఏప్రిల్ 23, 29 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు మాత్రం మే 4న ఒకేసారి జరుగుతుంది.

# తమిళనాడులో డీఎంకే 164 కాంగ్రెస్ 28 స్థానాల్లో పోటీ

ఏప్రిల్ 23న జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు అధికార డీఎంకే 164 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు సీఎం స్టాలిన్ మరోసారి కొళత్తూరు నుంచే పోటీ చేయనున్నారు. ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ తిరిగి చేపాక్-ట్రిప్లికేన్ నుంచి బరిలో దిగుతున్నారు. అన్నాడీఎంకే నుంచి బహిష్కృతులై, ఇటీవల డీఎంకేలో చేరిన మాజీ సీఎం ఓ. పన్నీర్‌సెల్వంకు ఆయన సిట్టింగ్ స్థానమైన బోడినాయకనూర్ నుంచే డీఎంకే టికెట్ ఖరారు చేసింది.

### సీట్ల పంపకం జరిగిందిలా!

సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్‌కు నాయకత్వం వహిస్తున్న ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే), మిత్రపక్షాలైన కాంగ్రెస్, వామపక్షాలు , వీసీకే, డీఎండీకే, తదితర పార్టీలతో సీట్ల పంపకాలను పూర్తి చేసింది. ప్రధాన మిత్రపక్షమైన కాంగ్రెస్‌కు 28 స్థానాలు కేటాయించారు. ప్రేమలత విజయకాంత్ నేతృత్వంలోని దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం (డీఎండీకే) పార్టీకి 10 స్థానాలు దక్కాయి. విదుతలై చిరుతైగళ్ కచ్చి (వీసీకే) పార్టీకి 8 స్థానాలు కేటాయించగా, సీపీఎం, సీపీఐ చెరో 5 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. వైకో నేతృత్వంలోని మరుమలర్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండీఎంకే) పార్టీకి మధురై సౌత్ సహా 4 స్థానాలు ఇచ్చారు. కాగా మిత్రపక్షాలకు చెందిన మరో 11 మంది అభ్యర్థులకు కూడా సీట్లు కేటాయించారు. అయితే వీరు డీఎంకే పార్టీ గుర్తు అయిన 'ఉదయించే సూర్యుడు'పైనే బరిలోకి దిగుతున్నారు.

### ఎందుకింత జాప్యం?

తమ కూటమి సీట్ల పంపకం విషయంలో జరిగిన జాప్యంపై డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ స్పందించారు. కూటమిలోని పార్టీలు, తమ మధ్య సమతుల్యమైన ఒప్పందం కుదుర్చుకోవడానికి చాలా ఓపికగా చర్చలు జరిపాయని, అందుకే ఇంత సమయం పట్టిందని అన్నారు.

### కీలక స్థానాలు ఇవే!



ఈసారి మంత్రి సెంథిల్ బాలాజీ- కరూర్? స్థానం నుంచి మారి, కోయంబత్తూరు సౌత్? నుంచి బరిలోకి దిగుతున్నారు. కాగా, సిట్టింగ్ మంత్రులైన కేఎన్? నెహ్రూ- మధురై సెంట్రల్?, తిరుచి వెస్ట్ నుంచి మళ్లీ ఎన్నిక కావాలని కోరుకుంటున్నారు. మంత్రి టీఆర్?బీ రాజా మళ్లీ మన్నార్గుడి నియోజకవర్గంలోనే తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని నిర్ణయించుకున్నారు. మరో మంత్రి ఐ పెరియస్వామికి దిండిగల్?, మంత్రి అన్బిల్ మహేశ్? పొయ్యమొళికి తిరువేరుంబార్?, గీతా జీవన్?కు తూత్తుకిడి సీట్లు కేటాయించారు. ఇవన్నీ డీఎంకేకు అత్యంత కీలకమైన స్థానాలు. ఇక వేలచ్చేరి, ఈరోడ్ నియోజకవర్గాలు మళ్లీ కాంగ్రెస్ కోటాలోకే వచ్చాయి. ఇక ఉదగమండలంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య ప్రత్యక్ష పోటీ జరగనుంది. కాంగ్రెస్?కు చెందిన ఇతర ముఖ్యమైన స్థానాల్లో శ్రీపెరుంబుదూర్?, కడలూరు, మైలాడుతురై, శివకాశి, కృష్ణగిరి, కన్యాకుమారి ప్రాంతంలోని విళవన్?కోడ్?, కిల్లియూర్? నియోజక వర్గాలున్నాయి. మరోవైపు వామపక్ష పార్టీలు వ్యూహాత్మకంగా అత్యంత ముఖ్యమైన స్థానాలను దక్కించుకున్నాయి. సీపీఐ తిరుప్పూర్? (నార్త్??), భవానినగర్?, సీపీఐ(ఎం) పళని, తిరువొత్తియూర్? స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టనుంది.

వీసీకేకు కట్టుమన్నార్కోవిల్?, తిరుప్పోరూర్? లాంటి నియోజకవర్గాలను కేటాయించారు. ఎండీఎంకే మధురై సౌత్, సిర్కాళితో సహా పలు కీలక స్థానాలు దక్కాయి.

### మ్యానిఫెస్టో ఎప్పుడు?

ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని ఈ కూటమి, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మార్చి 29న తన మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నట్లు పేర్కొంది.

### డీఎంకేలో 60 కొత్త ముఖాలు

డీఎంకే ఈసారి చాలా జాగ్రత్తగా తన అభ్యర్థులను ఎంచుకుంది. ఇందులో అనుభవజ్ఞులతోపాటు, 60 మంది కొత్త వారికి అవకాశాలను కల్పించింది. డీఎంకే అభ్యర్థుల్లో 29 మంది న్యాయవాదులు, 17 మంది ఇంజినీర్లు, 15 మంది డాక్టర్లు, 7 పీహెచ్?డీ పట్టభద్రులు ఉన్నారు. అంతేకాదు 18 సీట్లను మహిళా అభ్యర్థులకు కేటాయించారు.

### గట్టిపోటీ తప్పదా?

ఇప్పటికే ఏఐఏడీఎంకే, ఎన్?డీఏ కూటమి కలిసి పోటీ చేయాలని నిర్ణయించాయి. మరోవైపు విజయ్? నేతృత్వంలోని టీవీకే కూడా మొదటిసారి బరిలోకి దిగుతోంది. అయినప్పటికీ ప్రధాన పోటీ డీఎంకే, ఏఐఏడీఎంకేకు మాత్రమే ఉండొచ్చని అంచనాలున్నాయి. మరి తమిళ ఓటర్లు ఎవరికి పట్టం కడతారో చూడాలి. 234 మంది సభ్యులు కలిగిన తమిళనాడు శాసనసభకు ఏప్రిల్? 23న ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. పొరుగున ఉన్న పుదుచ్చేరిలోని 30 స్థానాలకు ఏప్రిల్? 9న ఎన్నికలు జరుగుతాయి. ఫలితాలు మే4 ప్రకటిస్తారు.

## కశ్మీరీ పండిట్ల భూములను తిరిగి వారికే ఇచ్చేశాం

జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు (2026 మార్చి 28 నాటికి) కశ్మీరు లోయలో కశ్మీరీ పండిట్లకు చెందిన 466.15 ఎకరాల (3,729 కనాల్స్, 4 మర్లాస్) భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, అసలైన హక్కుదారులకు అప్పగించిందని ఆయన వెల్లడించారు. శనివారం రోజు అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే యుధ్‌వీర్ సేథీ అడిగిన ఓ ప్రశ్నకు బదులిస్తూ ఈవివరాలను ఒమర్ అబ్దుల్లా తెలిపారు. 2024 నవంబరు నుంచి ఇప్పటివరకు కశ్మీరు లోయలో కశ్మీరీ పండిట్లకు చెందిన 105.525 ఎకరాల ( 844 కనాల్స్, 4 మర్లాస్) భూమిని గుర్తించి, హక్కుదారులకు అప్పగించామన్నారు. అంతకుముందు 2023 డిసెంబరు నాటికే 365.5 ఎకరాల(2,924 కనాల్స్) కశ్మీరీ పండిట్ల భూమిని గుర్తించి, హక్కుదారులకు అప్పగించారని సీఎం గుర్తు చేశారు. ఈవిధంగా ప్రభుత్వ చొరవతో ఇప్పటివరకు 466.15 ఎకరాల భూమిని కశ్మీరీ పండిట్లు తిరిగి పొందారన్నారు. కాగా, జమ్మూకశ్మీరు విపత్తు నిర్వహణ, సహాయం, పునరావాసం, పునర్నిర్మాణ శాఖ మంత్రిగానూ సీఎం ఒమర్ అబ్దుల్లాయే వ్యవహరిస్తున్నారు. 1 కనాల్ అంటే అర పావు ఎకరం (0.125 ఎకరాలు). 1 మర్లా అంటే 30.25 గజాల స్థలం (0.00625001 ఎకరాలు).

### డిప్యూటీ కమిషనర్ల సారథ్యంలో భూముల గుర్తింపు

"జమ్మూకశ్మీరు వలసదారుల స్థిరాస్థి పరిరక్షణ చట్టంలోని నిబంధనల ప్రకారం కశ్మీరీ పండిట్ల భూములను ప్రభుత్వం గుర్తించి స్వాధీనం చేసుకుంది. కశ్మీరు లోయలోని డిప్యూటీ కమిషనర్ల సారథ్యంలో అన్ని జిల్లాల అధికార యంత్రాంగాలు కశ్మీరీ పండిట్ల భూములను గుర్తించాయి. అసలైన యజమానులకు వాటిని అప్పగించాయి. ఈ భూముల అసలైన హక్కుదారులను (కశ్మీరీ పండిట్లను) గుర్తించి, వారికి భూములను అప్పగించే ప్రక్రియకు నోడల్ ఆఫీసర్లుగా అదనపు డిప్యూటీ కమిషనర్లు వ్యవహరించారు. ఈ భూముల అప్పగింత ప్రక్రియను పర్యవేక్షించి, వేగవంతం చేసేందుకు 2026 జనవరిలో ఒక స్టీరింగ్ కమిటీని కూడా ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు.

### 24 దరఖాస్తులే పెండింగ్ దశలో

"2024 నవంబరు నుంచి ఇప్పటివరకు షోపియన్ జిల్లాలో 35.375 ఎకరాలు(283 కనాల్స్), బారాముల్లా జిల్లాలో 28.125 ఎకరాలు(225 కనాల్స్), గండేర్బల్ జిల్లాలో 18.25 ఎకరాల(146 కనాల్స్) కశ్మీరీ పండిట్ల భూములను కబ్జాల చెర నుంచి అధికారులు విడిపించారు. అనంత్ నాగ్, బందీపొర, బుద్గామ్, కుల్గామ్, కుప్వారా, పుల్వామా, శ్రీనగర్ జిల్లాల్లోనూ కొంతమేర కశ్మీరీ పండిట్ల భూములను ప్రభుత్వం గుర్తించి స్వాధీనం చేసుకుంది. కశ్మీరు నుంచి వలస వెళ్లిపోయిన కశ్మీరీ పండిట్లు తమ భూములను క్లెయిమ్ చేసుకునేందుకు ఒక ఆన్‌లైన్ గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్‌ను ప్రభుత్వం నిర్వహిస్తోంది. దానికి ఇప్పటిదాకా 10,173 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 9,713 దరఖాస్తులను అధికారులు పరిష్కరించి, 7,829 మందికి భూములను తిరిగి అప్పగించారు. కశ్మీరీ పండిట్ల ఇంకో 24 దరఖాస్తులే పెండింగ్ దశలో ఉన్నాయి" అని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చెప్పారు.

### కబ్జా చేసిన వారిపై ఎఫ్ఐఆర్‌ల నమోదు

"కశ్మీరీ పండిట్ల భూములను కబ్జా చేసిన వారిపై ఎఫ్ఐఆర్‌లను నమోదు చేయాలని నేను డిప్యూటీ కమిషనర్లను ఆదేశించాను. ఆ భూములను గుర్తించిన వెంటనే జియో ట్యాగింగ్ చేయాలని సూచించాను. తద్వారా వాటిని కశ్మీరీ పండిట్లకు అప్పగించే వరకు అవకతవకలు జరిగే అవకాశాలు ఉండవు. కశ్మీరీ పండిట్ల భూముల వివరాల ప్రకారం రెవెన్యూ రికార్డులను అప్‌డేట్ చేయిస్తున్నాం. ఆయా భూములను చౌకగా అమ్ముకునే ఘటనలను కూడా నిశితంగా పర్యవేక్షించమని అధికారులకు చెప్పాను. కశ్మీరీ పండిట్ల కోసం ఏప్రిల్ 1 నుంచి 28 వరకు జమ్మూలో ఆన్ ది స్పాట్ గ్రీవెన్స్ రిడ్రెసల్ క్యాంపులను నిర్వహించాలని మేం భావిస్తున్నాం" అని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

### కశ్మీరీ పండిట్ల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు

"కశ్మీరీ పండిట్ల కోసం మేం చాలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఒక్కో కశ్మీరీ పండిట్‌కు ప్రతినెలా రూ.3,250 చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తున్నాం. అయితే ఒక్కో కుటుంబానికి ఈ నెలవారీ ఆర్థిక సాయం పరిమితి రూ.13వేలుగా ఉంటుంది. నేరుగా వాళ్ల బ్యాంకు ఖాతాల్లోనే డబ్బులు జమ అవుతాయి. ఉచిత రేషన్ సరుకులను కూడా ప్రతినెలా ఇస్తాం. కశ్మీరీ పండిట్ల కోసం 5,248 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించాం. మరో 6వేల తాత్కాలిక నివాసాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 4,112 తాత్కాలిక నివాసాల పనులు పూర్తయ్యాయి. కశ్మీరీ పండిట్లకు 6వేల ప్రభుత్వ ఉద్యోగాలను మంజూరు చేశాం. వీటిలో 5,896 ఉద్యోగాల భర్తీ ఇప్పటికే పూర్తయింది. వారి కోసం సామాజిక భద్రతా పథకాలను, స్కాలర్‌షిప్‌లను అమలు చేస్తున్నాం. కశ్మీరుకు తిరిగి వచ్చే కశ్మీరీ పండిట్ల సంక్షేమం విషయంలో రాజీపడేది లేదు" అని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు.

### కశ్మీరీ పండిట్లు కశ్మీరును ఎందుకు వీడారు?

1990వ దశకం ప్రారంభంలో జమ్మూ కశ్మీర్‌లో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం పెరిగిపోయింది. ప్రత్యేకించి 1989-1990 మధ్య కాలంలో జమ్మూ కశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ (జీఖాఫ్రీ) వంటి ఉగ్రవాద సంస్థలు కశ్మీరీ పండిట్లను లక్ష్యంగా చేసుకొని దాడులు చేశాయి. వందలాది మంది కశ్మీరీ పండిట్లు, ప్రముఖ పండిట్ నేతలను హత్య చేశాయి. 1990 జనవరి 19న రాత్రి శ్రీనగర్ వీధుల్లో జరిగిన హింసాత్మక నిరసనల వల్ల తమ ప్రాణాలకు రక్షణ లేదని భావించి వేలాది కశ్మీరీ పండిట్ల కుటుంబాలు రాత్రికి రాత్రే లోయను విడిచిపెట్టాయి. ఆనాడు తమ భూములు, ఇళ్లను వదిలేసి వాళ్లు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారు.

## మోదీ- ట్రంప్ ఫోన్‌కాల్‌లో మస్క్ ఉన్నారా క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? మధ్య ఇటీవల జరిగిన ఫోన్ సంభాషణపై కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. ఈ సంభాషణలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా పాల్గొన్నారన్న వార్తలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. మార్చి 24న జరిగిన ఈ ఫోన్ కాల్‌లో కేవలం మోదీ, ట్రంప్ మాత్రమే పాల్గొన్నారని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. "ఈ వార్త మా దృష్టికి వచ్చింది. ఆ రోజు జరిగిన ఫోన్ సంభాషణలో ఈ ఇద్దరు నేతలే ఉన్నారు. పశ్చిమాసియా పరిస్థితులపై అభిప్రాయాలు పంచుకోవడానికి అది ఒక అవకాశం మాత్రమే" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ఇటీవల ఓ అంతర్జాతీయ మీడియా ప్రచురించిన కథనం ప్రకారం, మస్క్ ఆ కాల్‌లో పాల్గొన్నారని, ఇది యుద్ధ పరిస్థితుల్లో ఇద్దరు దేశాధినేతల మధ్య జరుగుతున్న కీలక సంభాషణలో ఒక ప్రైవేట్ వ్యక్తి పాల్గొనడం అరుదైన విషయం అని పేర్కొంది. అయితే ఈ వార్తలపై అధికారిక ప్రకటనల్లో ఎక్కడా మస్క్ ప్రస్తావన లేకపోవడం సందేహాలకు తావిచ్చింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం అధికారికంగా స్పందిస్తూ ఆ కథనాలను తోసిపుచ్చింది. మరోవైపు అమెరికా వైట్ హౌస్ కూడా ఈ విషయంపై స్పష్టంగా స్పందించకుండా, మోదీ-- ట్రంప్ మధ్య సంభాషణ ఉపయోగకరంగా జరిగిందని మాత్రమే పేర్కొంది. మోదీ- ట్రంప్? ఫోన్ కాల్ ప్రధానంగా పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై జరిగింది. ముఖ్యంగా ఇరాన్- ఇజ్రాయెల్- అమెరికా మధ్య జరుగుతున్న ఘర్షణలు, సముద్ర మార్గాల భద్రత వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి పరిస్థితి పై ఇద్దరు నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. హర్మూజ్ జలసంధి ప్రపంచ ఇంధన సరఫరాలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ మార్గం ద్వారా భారీగా చమురు, వాయువు రవాణా జరుగుతుంది. ప్రస్తుతం ఇరాన్ నియంత్రణ, యుద్ధ ప్రభావం కారణంగా ఈ మార్గంలో అంతరాయం ఏర్పడటంతో గ్లోబల్ మార్కెట్లపై ప్రభావం పడుతోంది. ఇంధన ధరలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, హర్మూజ్ జలసంధి ఎప్పటికప్పుడు తెరిచి ఉండాలని, అది భద్రంగా, అందుబాటులో ఉండటం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అత్యంత అవసరమని మోదీ తన అభిప్రాయం వెల్లడించారు. ఫోన్ కాల్ అనంతరం మోదీ ఎక్స్?లో చేసిన పోస్టులో కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. "పశ్చిమాసియా పరిస్థితులపై ట్రంప్‌తో మాట్లాడాను. ఉద్రిక్తతలు తగ్గి శాంతి నెలకొనాలని భారత్ కోరుకుంటోంది. హర్మూజ్ జలసంధి భద్రత ప్రపంచానికి కీలకం" అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, అమెరికా తరఫున ఇరాన్‌తో చర్చలు జరగవచ్చని సంకేతాలు వెలువడుతున్నాయి. ట్రంప్ ప్రత్యేక దౌత్య ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ మాట్లాడుతూ, ఇరాన్ ఈ వారం చర్చలకు ముందుకు రావచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా ప్రతిపాదించిన శాంతి ప్రణాళికకు ఇరాన్ స్పందిస్తే సమస్యలు పరిష్కారం కావచ్చని తెలిపారు.

# ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్ మెట్రోరైలును ప్రభుత్వం తీసుకునేందుకు ఉద్దేశించిన తీర్మానాన్ని శాసన సభ ఆమోదించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. హైదరాబాద్ మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులు తొలగించేందుకే ప్రభుత్వం మెట్రోరైల్‌ను స్వాధీనం చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్టు తీర్మానం పెట్టిన తర్వాత వివరించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులపై సమీక్షించామని అన్నారు. ప్రస్తుతం 69 కి.మీ. మెట్రో నిర్మాణం జరిగిందని చెప్పారు. మెట్రో ఫేజ్-2ఏ కింద 76.4 కి.మీ, మెట్రో ఫేజ్-2బీ కింద 86.1 కి.మీ మేర నిర్మాణం కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. మెట్రో విస్తరణపై సీఎం అసెంబ్లీలో ప్రసంగించారు.



"మెట్రో విస్తరణ జరగాలంటే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి విస్తరించాలి. విస్తరణకు అవసరమైన విధివిధానాలను, కార్యాచరణను ముందుకు తీసుకువెళ్లాలి అంటే ఫేస్-1ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అయ్యాయి. అందుకోసం మెట్రో-1 ఎల్ఎన్ టీ రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటానికి అవసరమైన తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టాను. సభ్యులందరినీ ఏకాగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే ఫేస్-2 విస్తరణకు త్వరగా ఆమోదం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా కృషి చేయాలని కోరుకుంటున్నాం" - రేవంత్ రెడ్డి, సీఎం

మెట్రో ఫేజ్-1 నుంచి వైదొలిగేందుకు ఎల్ అండ్ టీ ఒప్పుకుంది : మెట్రో ఫేజ్?-1 నుంచి వైదొలిగేందుకు ఎల్? అండ్ ?టీ అంగీకరించిందని మంత్రి శ్రీధర్?బాబు తెలిపారు. మెట్రో రెండో దశలో పాల్గొనాలని ప్రభుత్వం కోరిందని, మెట్రో ఫేజ్?-2ఏ, బీలో పాల్గొనేందుకు ఎల్?అండ్?టీ సుముఖంగా లేదని మంత్రి తెలిపారు. "మెట్రో రెండో దశలో పాల్గొనాలని ఎల్ అండ్ టీని ప్రభుత్వం కోరింది. మెట్రో ఫేజ్-2ఏ, బి పాల్గొనేందుకు ఎల్ అండ్ టీ సుముఖంగా లేదు. మెట్రో ఫేజ్-1 నుంచి వైదొలిగేందుకు ఎల్ అండ్ టీ ఒప్పుకుంది" - శ్రీధర్?బాబు, మంత్రి

# అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

-మొదటిపేజీ తరువాయి

దయాకర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదు**

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ఈ పథకం ప్రారంభోత్సవానికి ఒక మంచి నేపథ్యం ఉందని గుర్తు చేశారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని ఎడ్యుకేషన్, ఇరిగేషన్?కు ప్రాధాన్యత ఇచ్చారని, దేశంలో ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ ఉందని, కానీ న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదని తెలిపారు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోందని అన్నారు. ఇప్పుడు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా ప్రారంభించామని పేర్కొన్నారు.

**ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తాం**

ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా, అమలు చేయాల్సింది అంగన్‌వాడీ టీచర్లు మాత్రమేనని, అందుకే ప్రభుత్వం వారిపై గురుతర బాధ్యత పెట్టిందని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకుని, వారికి పౌష్టికాహారం అందించాలని కోరారు. అంగన్?వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోందన్న ఆయన, ఆ శాఖ సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామని, ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా వారి సమస్యలనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు**



ఈ క్రమంలోనే అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదని, సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ఆరేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే వారిలో మానసిక ఎదుగుదల ఉంటుందని, పౌష్టికాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని తెలిపారు. భవిష్యత్?లో అవే అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయని అన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు.

"దేశంలో ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ ఉంది. కానీ పౌష్టికాహారం అందట్లేదు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తున్నాం. అంగన్‌వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోంది. అంగన్?వాడీ సిబ్బంది సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్?వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించాలి. ఆరేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుంది. పౌష్టికాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయి"

# అమరావతికి చట్టబద్ధత..

-మొదటిపేజీ తరువాయి

కార్యదర్శి, ఏపీ సీఎస్ కు పంపిన అసెంబ్లీ సెక్రటరీ జనరల్. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతి నిర్మాణ బాధ్యతను పార్లమెంటు తీసుకుంటుందని ప్రధాని భరోసా ఇచ్చారు. రైతులు ఇచ్చింది భూములు కాదు రాష్ట్రానికి భవిష్యత్తును ఇచ్చారు. సెల్ఫ్ సస్టైన్ ప్రాజెక్టుగా అమరావతి నిర్మితం అవుతుందని చెప్పాం.. అదే జరిగి తీరుతుంది. రాజధాని వల్ల ఏం జరుగుతుందనే వ్యక్తులు హైదరాబాద్ నుంచి ఏడాదికి 1.05 లక్ష కోట్ల మేర వస్తున్న ఆదాయం చూడాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రాంతంగా అమరావతి ఉంటుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి. 2019లో ఒక్కఛాన్స్‌తో ప్రజావేదిక కూల్చి విధ్వంస పాలన మొదలు పెట్టారు. 30 ఏళ్లు వెనక్కు వెళ్లింది. రైతులపై ఉక్కు పాదం మోపారు, కేసులు, బూట్లు, లాఠీలతో తన్నులు, అడ్డగోలు కేసులు, కీచకపర్వం చేశారు. శాసన మండలిలో సెలెక్ట్ కమిటీతో బిల్లు పాస్ చేయాలని చూశారు. అయినా హైకోర్టు కాపాడింది. ఈ తరహా పాలన తుగ్లక్ నిర్ణయం అని, పెట్టుబడులు రావని మీడియా పెద్ద ఎత్తున రాసింది. గత పాలనలో నేను, పవన్ కల్యాణ్ సహా అంతా బాధితులమే. కూటమిగా ఏర్పడి 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. కేంద్రం రూ.15వేల కోట్లు తక్షణం అందించింది. అమరావతి పనులు రీస్టార్ట్ చేశాం. 2028కి పనులు అన్నీ పూర్తి చేసి అమరావతికి ఓ షేప్ తీసుకువస్తాం. 2027 నాటికి ట్రంక్ రోడ్లు, లేఅవుట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు పూర్తి అవుతాయి. రూ.56 వేల కోట్ల విలువైన 91 పనులు వేగంగా జరుగుతున్నాయి.

వైసీపీ బుద్ధి ఇంకా మారలేదు. అవే కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు. రాజ్యాంగంలో రాజధాని అనే పేరే లేదంటారు. వీళ్లకు ఓ ప్రత్యేకమైన రాజ్యాంగం ఉందా? రాజారెడ్డి రాజ్యాంగాన్ని వీళ్లు అనుసరిస్తారు. దేశం అనుసరించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే.

ఏపీకి ఒక్కటే రాజధాని.. అది అమరావతి మాత్రమే. అదే శాశ్వతం. రాజధానిని ఎవరూ టచ్ చేయలేరు, ఇంచ్ కూడా కదలదు. రాజధానిలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధాని వచ్చిన సమయంలో ఓమారు, ఆ తర్వాత మరోమారు, రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఇలాంటి ఘటనలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిస్తున్నాను. అమరావతి ఆంధ్రప్రదేశ్ గుండె, ఆంధ్రప్రదేశ్ ఆత్మ, అమరావతి అందరిదీ అనేలా ఈ నగర నిర్మాణం చేస్తాం. హైదరాబాద్, అమరావతి రెండు నగరాలు అభివద్ధికి చిరునామాలుగా మారాలి. భవిష్యత్ నగరం అమరావతి, బ్లూ, గ్రీన్ నగరంగా ఇది నిర్మితం అవుతుంది. దేశం గర్వించేలా అమరావతిని నిర్మించి తీరుతాం. ఒకే రాజధాని అభివద్ధి మాత్రం అన్ని ప్రాంతాలకూ విస్తరిస్తాం. మూడు రీజియన్లుగా రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తాం, విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లు విస్తతంగా అభివద్ధి అవుతాయి. అమరావతి అజేయం, అమరావతి అద్భుతం, అమరావతితోనే తెలుగు వైభవం. ఈ తీర్మానానికి మద్దతు పలికిన అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# వైఎస్సార్సీపీ మళ్లీ రాదు.. వచ్చినా ఏం చేయలేదు

-మొదటిపేజీ తరువాయి

కక్ష గట్టిన జగన్ మహిళల్ని రోడ్లపైకి ఈడ్చారని ఆరోపించారు. మహిళలకు మద్దతుగా అమరావతి వెళ్తే ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్నారని తెలిపారు. అప్పట్లో అమరావతి చాలా ఆందోళనగా ఉండేదని గుర్తు చేశారు. చట్టసభలోని సభ్యులకే రక్షణ లేకపోతే బయటి ప్రజల పరిస్థితి గురించి ఏం చెబుతామని పవన్ ఆరోపించారు. జగన్ చేసిన అన్యాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అమరావతి ఏపీకి ఏకైక రాజధానిగా ఉంటుందని చెప్పామని, ప్రజలు అర్థం చేసుకుని కూటమిని గెలిపించారని, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకునే క్రమంలో అడుగు పడిందని తెలిపారు. చట్టసభలో ఇచ్చేది కేవలం హామీ కాదని, చిత్తశుద్ధితో అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

**ఒకటే నేల, ఒకటే రాష్ట్రం, ఒకటే జాతి**

భూమి ఇచ్చిన చిన్న రైతులతో పాటు మిత్తల్ వంటి పారిశ్రామికవేత్తలు కూడా స్థిరత్వం అడుగుతున్నారని, మనం ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందని పవన్ కల్యాణ్ గట్టిగా చెప్పారు. మనం ప్రాంతీయ భావనలు పక్కన పెట్టి ఆంధ్రా అని చెప్పుకుందామని, ఒకటే నేల, ఒకటే రాష్ట్రం, ఒకటే జాతి అని బలంగా చెప్పాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఎవరికి డబ్బులు ముఖ్యం కాదని, ఎవరి ఆదాయమార్గాలు వారికున్నాయని చెప్పారు. నేరమయ రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని, అప్పుడే ఏపీకి పెట్టుబడులు బలంగా వస్తాయని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.



హైదరాబాద్ అభివృద్ధిని స్వయంగా చూశామని, చంద్రబాబుని అప్పుడు కొందరు విమర్శించినా ఇప్పుటి తరం ఆనాటి పనుల ఫలితాన్ని అనుభవిస్తోందని వివరించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ గతంలో ఉండేవని సైబరాబాద్ మాత్రం చంద్రబాబు సృష్టించిన నగరమని కొనియాడారు. ఇలాంటి నమ్మకంతోనే అమరావతి శాశ్వత రాజధాని అన్న తీర్మానానికి సంపూర్ణ మద్దతిస్తున్నట్లు చెప్పారు. "పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితం వల్ల ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైంది. రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలుచుకుంటే బాధేస్తోంది. రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు, ఆంధ్ర వేరు అనే భావన లేదు తెలుగునేల అనే భావన ఉండేది. రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవు. చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి, కార్యాలయాలు లేకపోయినా పనిచేశారు. టెంట్ వేసుకొని అయినా పని చేద్దామని చంద్రబాబు ఆశించారు.

ఏపీపై ఉన్న గౌరవం వల్లే 2014లో చంద్రబాబుకు మద్దతు ఇచ్చాను. చంద్రబాబు లాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటే బాగుంటుందని మద్దతు ఇచ్చాను. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33 వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక అమరావతిపై కక్ష కట్టారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వైఎస్సార్సీపీ హయాంలో హింసించారు" అని పవన్ కల్యాణ్ మండిపడ్డారు.

## అక్రమ మైనింగ్‌లపై సభలో దుమారం

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అనుమతులు లేకుండా క్రషర్స్ నడుపుతోందని ఆరోపించారు. నిబంధనలు ఉల్లంఘించి మైనింగ్ చేపడుతున్నా ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. రక్షకులే భక్షకులయ్యారని ఆరోపించారు. ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తున్న అంశంపై సభాసంఘం వేయాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు వ్యాఖ్యలను తప్పుపట్టిన మంత్రులు శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ పొంగులేటి పేరు ప్రస్తావించడాన్ని తప్పుపట్టారు. పదేళ్లలో ఇసుక, ఇతర మైనింగ్‌లో జరిగిన అక్రమాలపైనా నజర్ పెట్టాలని అమాత్యులు సూచించారు. మొత్తం వ్యవహారంపై శాఖాపరమైన విచారణ చేపడతామని గనుల శాఖ మంత్రి వివేక్ ప్రకటించారు.

**సీబీసీఐడీ విచారణకు ఆదేశం**

మంత్రుల సమాధానాలతో సంతృప్తి చెందని బీఆర్ఎస్ శాసనసభ్యులు అసెంబ్లీ వెల్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విజ్ఞప్తి చేసినా శాంతించకపోవటంతో జోక్యం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాఘవ కన్‌స్ట్రక్షన్ సహా పదేళ్లలో అక్రమ మైనింగ్ చేపట్టిన సంస్థల అవినీతిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. మంత్రి పొంగులేటికి రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థతో సంబంధంలేదని సీఎం స్పష్టం చేశారు.

**నిరసన మధ్యే పద్దులకు శాసనసభ ఆమోదం**

పద్దులపై చర్చ, మంత్రుల సమాధానం పూర్తయినట్లు ప్యానల్ స్పీకర్ ప్రకటించారు. 8 పద్దులకు శాసనసభ ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్ సభ్యుల నిరసన మధ్యే పద్దులకు ఆమోద ముద్ర వేసింది. 2025-26 అదనపు వ్యయ అంచనాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టారు. అనంతరం శాసన సభ రేపటికి వాయిదా పడింది.

"అక్రమ మైనింగ్ విచారణకు ఈ ప్రభుత్వం సిద్ధం. గంగుల కమలాకర్, వద్దిరాజు రవిచంద్ర మైనింగ్‌పై విచారణ జరిపించేందుకు సిద్ధం. నేరెళ్లలో ఇసుక అక్రమాలు, ఎస్సీలపై చేసిన దాడులపై విచారణ జరిపిస్తాం. గతంలో మైనింగ్‌శాఖను పదేళ్లపాటు కేటీఆర్ తను గుప్పిట్లోనే పెట్టుకున్నారు. ఇసుక మాఫియా, అక్రమాలకు పాల్పడింది బీఆర్ఎస్ నేతలు, వారి బంధువులే. దాడులు చేయించి వద్దిరాజు రవిచంద్ర వంటివారిని బెదిరించి దారిలోకి తెచ్చుకున్నారు. స్వయంగా హరీశ్‌రావు తమ్ముడు మహేశ్వర్‌రావు ఇసుక మాఫియా నడిపారు. హరీశ్‌రావు సోదరుడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారు. మేం నిజాయతీగా పనిచేస్తూ మైనింగ్ ఆదాయం పెంచాం. ఆదాయ పంపకాల్లో తేడాలు వచ్చి సొంత సోదరినే బయటకు పంపారు. సోదరుల వ్యాపారాలతో మంత్రి పొంగులేటికి ఎలాంటి సంబంధం లేదు"

## ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏఐ టెక్నాలజీ

-మొదటిపేజీ తరువాయి

దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఊరూరా ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఏఐ సాంకేతిక సహాయం చేస్తోంది. అనర్హులైన వారి పేర్లను ఇట్టే పసిగట్టేస్తుంది. ఈ విధంగా ప్రతి జిల్లాకు ఈ ఏఐని ఉపయోగిస్తున్నారు.

**కామారెడ్డిలో పరిస్థితి ఇలా :** కామారెడ్డి జిల్లాలో కొందరు వ్యక్తులు వారి పలుకుబడితో ఇళ్లు మంజూరు అయ్యేలా చేసుకుంటున్నారు. అయితే మొదట ఈ జిల్లాలో దాదాపు 675 మంది అనర్హులు ఉన్నట్లు ఏఐ ద్వారా తేలింది. అధికారులు వెంటనే వారి జాబితాను జిల్లాకు పంపించారు. జిల్లాలోని అధికారులు ఆ జాబితాను పరిశీలించి వారిలో 428 మంది లబ్ధిదారులు అనర్హులని తేల్చి నివేదిక ఇచ్చారు. మొత్తంగా చూసుకుంటే ఈ జిల్లాలో వంద మంది వరకు అనర్హులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటివరకు మొత్తం 12,021 ఇళ్లు మంజురయ్యాయి. వాటిలో ముగ్గుపోసినవి 10,222 ఉన్నాయి. బేస్?మెంట్? స్థాయి వరకు నిర్మించిన ఇళ్లు 2868 ఉన్నాయి. రూఫ్?స్థాయి వరకు కట్టినని 1007 ఇళ్లు. 333 ఇళ్లు స్లాబుస్థాయి వరకు పూర్తయ్యాయి. ఇక మొత్తానికే నిర్మించిన ఇళ్లు 292.

**గతంలో లబ్ధి పొందినవారికి మళ్లీ ఇందిరమ్మ ఇళ్లు :** కేవలం ఇళ్లు లేని వారికోసమనే ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. అయితే ఇల్లు, కారు, ఇతర వాహనాలు ఉన్నవారు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. నిజానికి గ్రామస్థాయిలోని అధికారులు అన్ని చెక్? చేసి అర్హులైన వారి వివరాలు మాత్రమే పంపించాలి. కానీ క్షేత్రస్థాయిలో వేరేలా జరిగింది. కొందరు కమీటీ సభ్యులు చూసిచూడనట్టుగా వ్యవహరించారు. దీంతో ఇల్లు, కారు, ఇతర వాహనాలు ఉన్నవారు కూడా జాబితాలో కలిసిపోయారు. ఇక ఇలాంటి బోగస్?లకు చెక్? పెట్టేందుకు ప్రభుత్వం బిల్లులు జారీ చేసేటప్పుడు ఏఐని వాడింది. దీని ద్వారా ప్రతి గ్రామాన్ని జల్లెడ పట్టారు. ఇప్పటి వరకు ఏఐ పట్టుకున్న వారికి కార్లు, ఇళ్లు ఉన్నట్లుగా రికార్డుల్లో ఉంది. అయితే దీంట్లో గత ఇందిరమ్మ పథకంలో లబ్ధి పొందినవారే మళ్లీ తీసుకున్నట్లు తేలింది.

**అనర్హులుగా తేలిన వారి మొర ఇదే**

ఏఐ సాంకేతికతను ఉపయోగించి ఇందిరమ్మ ఇళ్లకు అనర్హులని తేల్చి చెప్పిన వారి మొర వేరేలా ఉంది. బోగస్ లబ్ధిదారులుగా తేలినవారంతా పేదవాళ్లమనే అంటున్నారు. వారికి ప్రస్తుతం ఇల్లే లేదంటూ అధికారులు ముందు మొత్తుకుంటున్నారు. జీవనోపాధి కోసమని కొంతమంది వాహనాలను ఉపయోగిస్తున్నారు. అవి వారి సొంత వాహనాలుగా ఏఐ గుర్తించింది. అలాగే మరికొంతమందికి పాత ఇళ్లు వారి పేరిట రికార్డుల్లో ఉండడంతో ఏఐ పట్టుకుంటోంది. కొంతమంది ఇందిరమ్మ ఇళ్లకోసమని శిథిలావస్థలో ఉన్న వాటిని కూల్చివేశారు. వారికి అనుకున్నట్టుగానే ఇల్లు మంజురైంది. కానీ ఇక్కడే వచ్చింది అసలు సమస్య. ఏఐ వారికి గతంలోనే ఇళ్లు ఉన్నట్లు చూపిస్తుంది. ఈ సమస్యను పరిష్కరించటానికి క్షేత్రస్థాయిలో గమనించిన విషయాలను అధికారులు నివేదిక రూపంలో కలెక్టర్ ద్వారా రాష్ట్ర స్థాయికి పంపిస్తున్నారు. ఆ తర్వాత లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తున్నారు.

## పొరపాటున ఏ తుగ్లక్ వచ్చినా అమరావతిని మార్చలేరు

-మొదటిపేజీ తరువాయి

సమాన దృష్టితో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. మళ్లీ జగన్ మాయలో పడవద్దని ప్రజలకు సూచించారు. రాజధాని అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాజధాని భూముల ధరలు పెరిగాయన్నారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా రాజధాని నిర్మించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారని తెలిపారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై చర్చ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. అభివృద్ధిలో ఒకప్పుడు అనంతపురం చివరి స్థానంలో ఉండేదని, కియా పరిశ్రమ వచ్చాక, అనంతపురం 5వ స్థానంలోకి వచ్చిందని గుర్తు చేశారు. హార్టికల్చర్ ద్వారా సీఎం చంద్రబాబు రాయలసీమను అభివృద్ధి చేశారని, ఉత్తరాంధ్రకు అనేక పరిశ్రమలను తీసుకొచ్చారని మంత్రి లోకేశ్ అన్నారు. ఎన్నికలకు ముందు రాజధానిగా అమరావతి ఉంటుందని జగన్ ప్రకటించారు. అయితే ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన తర్వాత, రాజధానిపై ప్లేటు ఫిరాయించారన్నారు. మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారని మంత్రి లోకేశ్ జగన్?పై మండిపడ్డారు. మూడు రాజధానుల బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపినందుకు మమ్మల్ని దూషించారని, ఉత్తరాంధ్రకు జగన్ ఏమైనా చేశారా? అని లోకేశ్ ప్రశ్నించారు. జగన్ ఉండేందుకు ఒక ప్యాలెస్ కట్టుకున్నారని, అమరావతి రైతులకు అబద్ధం చెప్పినందుకు జగన్ క్షమాపణ చెప్పాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

"అమరావతి కోసం రైతులు పోరాడారు. ఎప్పుడూ గడప దాటని మహిళలు కూడా పోరాడారు. రాజధానిలో తిరగాలంటే జగన్ పరదాలు కట్టుకుని తిరిగేవారు. తప్పు చేశానని జగన్?కు తెలుసు కాబట్టే, పరదాల చాటున తిరిగారు. ఆందోళన చేస్తున్న మహిళలను జుట్టుపట్టుకొని లాగారు. ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణే మా విధానం. రైతుల పోరాటాలను కవరేజ్ చేస్తున్న ఈటీవీ విలేఖరి పై రేప్ కేసు పెట్టారు. అమరావతి రైతులకు అండగా నిలబడిన మమ్మల్ని దూషించారు. వైఎస్సార్సీపీ హయాంలో చంద్రబాబు పై దాడి చేసేందుకు కూడా యత్నించారు"

ఇప్పటికీ పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు: భూమిపై ఎవరూ శాశ్వతం కాదు. వ్యవస్థలే శాశ్వతం. చంద్రబాబు తర్వాత వచ్చిన సీఎంలందరూ హైదరాబాద్?ను అభివృద్ధి చేశారు. 2019లో వచ్చిన జగన్ మాత్రం రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా సంస్థలు భయపడుతున్నాయి. మళ్లీ జగన్ వస్తే పరిస్థితి ఏంటని పారిశ్రామిక వేత్తలు అడుగుతున్నారు. ఏపీకి ప్రస్తుతం 25 శాతం పెట్టుబడులు వస్తున్నాయి.

# అదిలాబాద్‌పై ఇంత వివక్షా..? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై డీఎస్పీ నేత మండిపాటు

**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** అదిలాబాద్ జిల్లా అభివృద్ధి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యంపై ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఇచ్చోడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా పట్ల పాలకులు అనుసరిస్తున్న వివక్షా పూరిత వైఖరిని ఎండగట్టారు. అదిలాబాద్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిపాదనలు అందలేదని కేంద్ర మంత్రి పార్లమెంటు సాక్షిగా ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం ఏళ్ల తరబడి విమానాశ్రయం వస్తుందని చెబుతున్న మాటలు వట్టివేనని ఈ ప్రకటనతో తేలిపోయిందని ఆయన విమర్శించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మొదలుకొని, నేటి కాంగ్రెస్, బీజేపీ నేతల వరకు అందరూ తమ సొంత జిల్లాల అభివృద్ధిపైనే దృష్టి సారించారని లక్ష్మణ్ ఆరోపించారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అత్యంత వెనుకబడిన అదిలాబాద్‌ను పట్టించుకునే నాథుడే కరువయ్యారు అని అన్నారు. రైలు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సర్వేలు పూర్తయినా అదిలాబాద్ – ఆర్మూర్ రైల్వే లైన్ మోక్షానికి నోచుకోవడం లేదన్నారు. అదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టుకు అవసరమైన ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. రైల్వే లైన్లకు అన్ని వసతులు ఉన్నాయి.



అయినప్పటికీ ఎందుకు జాప్యం జరుగుతోంది..? అని ఆయన ప్రశ్నించారు. జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు పార్టీలకతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాలు అధికంగా ఉన్న ఈ జిల్లాను ఆధునికంగా అభివృద్ధి చేయకపోతే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపి, కేంద్రంతో సమన్వయం చేసుకొని ఎయిర్‌పోర్టు, రైల్వే లైన్ పనులను ప్రారంభించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# పిప్పిరి గడ్డపై 'పీపుల్స్ మార్చ్' గర్జన..

## ఏప్రిల్ 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ

## పాదయాత్రకు మూడేళ్లు.. 99 రోజుల 'ప్రజాపాలన' ఉత్సవాల వేళ భారీ ఏర్పాట్లు

## లి సీఎం చేతుల మీదుగా పాదయాత్ర హామీల అమలు పత్రాల పంపిణీ

## ఉమ్మడి అదిలాబాద్ కలెక్టర్లు, ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష

**వాస్తవ నేస్తం,హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బలమైన పునాది వేసిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర మూడేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, వచ్చే నెల ఏప్రిల్ 6న అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని పిప్పిరి గ్రామంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న '99 రోజుల ప్రజాపాలన' ఉత్సవాల్లో భాగంగా ఈ సభను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం నిర్వహిస్తోంది. శనివారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావులతో కలిసి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.



### పాదయాత్ర సాక్షిగా ఇచ్చిన హామీల అమలు..

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మూడేళ్ల క్రితం తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పిప్పిరి నుంచే ప్రారంభమైందని గుర్తుచేసుకున్నారు. ఆనాడు కష్టాల్లో ఉన్న ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నేడు ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు.

భూ హక్కులు: ధరణి పోర్టల్ వల్ల ఇబ్బంది పడ్డ అసైన్డ్ భూముల రైతులకు 'భూభారతి' చట్టం ద్వారా న్యాయం చేస్తామన్నారు. పాదయాత్రలో బాధితులకు ఇచ్చిన హామీల అమలు పత్రాలను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సభలో లబ్ధిదారులకు అందజేస్తారని తెలిపారు.

### పెండింగ్ ప్రాజెక్టులపై స్పెషల్ ఫోకస్..

ఉమ్మడి జిల్లాలోని సాగునీరు మరియు గిరిజన సంక్షేమంపై డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. 2004లో ప్రారంభమైన కొమరం భీమ్ ప్రాజెక్టు కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలి. చికుమాను, పులిమడుగు, కుప్టీ త్రివేణి సంగమం ప్రాజెక్టుల స్థితిగతులపై నివేదిక ఇవ్వాలి. 'ఇందిరా సౌర గిరి జల వికాసం' ద్వారా సాగును ప్రోత్సహించాలి. గిరిజన మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేయాలి. ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇళ్లకు అదనంగా దరఖాస్తులు వచ్చినా, అర్హులందరికీ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సభ ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాల వేదిక కావాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, వెడమ బొజ్జు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు రాజర్షి షా (అదిలాబాద్), హరిత (ఆసిఫాబాద్), కుమార్ దీపక్ (మంచిర్యాల) తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో 1803 రోజులుగా అన్నార్తులకు అన్నదానం





**వేములవాడ :** ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో 1803 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది భక్తులకు అన్నార్తులకు దాతలు అందించిన సహకారంతో అన్నదాన కార్యక్రమంతో పాటు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నదాతలుగా కొడిమ్యాల వెంకట రాములు లత దంపతుల 50వ.పెళ్లిరోజు సందర్భంగా వడ్లకొండ శ్రవణ్ మరియు కుటుంబ సభ్యులు,మనుమని పుట్టినరోజు సందర్భంగా కె.ఆర్. ఉదయశ్రీ రెడ్డి,పెళ్లిరోజు సందర్భంగా హన్మకొండ జిల్లా శాయంపేట వాస్తవ్యులు పిండి ప్రవీణ్ కుమార్ సాయికీర్తి దంపతులు శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వర రావు,స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు,దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత,కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్చంద్ర దంప తులు,శిరీష సాయిచంద్ర దంపతులు,శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష,సాయి కృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టినరోజు పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు సంప్రదించాలని,ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గొంగళ్ల రవికుమార్,వొడ్యాల వేణు,నాగుల చంద్రశేఖర్,ప్రతాప నటరాజు,పొలాస రాజేందర్ పసుల,శ్రీధర్ సగ్గు రాహుల్,మధు కవిత,మధు ప్రత్యూష, చిన్నారి ప్రతాప వేదజ్ఞ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వంద మంది పోలీసులతో ఒక్క సీసీ కెమెరా సమానం: ఎస్హెచ్ఓ బండారి రాజు



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని, ఒక సీసీటీవీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఇచ్చోడ ఎస్హెచ్ఓ బండారి రాజు పేర్కొన్నారు. శనివారం ఇచ్చోడ మండలం బోరిగం గ్రామంలో గ్రామ పెద్దలు, యువత సహకారంతో ఏర్పాటు చేసిన ఐదు సీసీటీవీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీసీటీవీ కెమెరాలు కేవలం నేరస్తులను పట్టుకోవడానికే కాకుండా, నేరాలు జరగకుండా నిరోధించడంలో కీలకమని తెలిపారు. సీసీటీవీ కెమెరాలు 24 గంటల పాటు నిరంతరం నిఘా ఉంచుతాయని, గ్రామంలోని ముఖ్య కూడళ్లలో వీటిని ఏర్పాటు చేయడం వల్ల అనుమానాస్పద వ్యక్తుల కదలికలను సులువుగా గుర్తించవచ్చని చెప్పారు. గ్రామంలో కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలకు చెక్ పెట్టవచ్చని, తద్వారా సామాన్య ప్రజల్లో భద్రతా భావం పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తమ గ్రామ రక్షణ కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కెమెరాలు ఏర్పాటు చేసుకున్న బోరిగం గ్రామ పెద్దలను, యువతను ఎస్హెచ్ఓ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో మండలంలోని ఇతర గ్రామాలు కూడా సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసు శాఖకు ప్రజల సహకారం తోడైతే నేర రహిత సమాజం సాధ్యమవుతుంది" అని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆసిఫ్, యువకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు



**వాస్తవ నేస్తం,కోటగిరి :** పోతంగల్ మండల కేంద్రంలోని కారేగాం గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక సర్పంచ్ నరహరి సునీల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, మూడు నెలల వయస్సు పైబడిన ఆవు, గేదె జాతి పశువులన్నింటికీ ఉచితంగా టీకాలు వేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పశుపోషకుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఉచిత టీకా పథకాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువులకు ముందస్తుగా టీకాలు వేయించడం ద్వారా ప్రాణాంతక వ్యాధుల నుండి వాటిని రక్షించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్, పశు వైద్య సిబ్బంది సుధీర్ గౌడ్, అటెండర్లు లక్ష్మి, భూమేష్, భాస్కర్, సతీష్, గోపాల మిత్ర రియాజ్, పశుమిత్ర రాజేష్ మరియు స్థానిక పశుపోషకులు పాల్గొన్నారు.

## రైతు పక్షాన బీజేపీ పోరు.. కోనేరు శశాంక్ పర్యటన



**వాస్తవ నేస్తం,కోటగిరి :** బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రూరు, కోటగిరి, పోతంగల్ మండలాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో, బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోనేరు శశాంక్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. మండల నాయకులతో కలిసి గ్రామాల్లో పర్యటించిన ఆయన, వరి కుప్పల వద్దకు వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను(కాంటా) సకాలంలో ప్రారంభించకపోవడం వల్ల రైతులు దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల క్వింటాకు సుమారు ?300 నుండి ?400 వరకు రైతులు నష్టపోతున్నారని గణాంకాలతో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను తెరవాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, మండల అధ్యక్షులు ఏముల నవీన్, ఆలపాటి హరికృష్ణ, సీనియర్ నాయకులు మార్కెలి ప్రకాష్ పటేల్, వడ్ల సాయినాథ్, గుంజరి జగదీష్, కమ్మరి శివశంకర్, మామిడి శ్రీనివాస్, సాయిలు, జీలకర్ర విజయ్, గణేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమస్యలపై మంత్రి పొన్నం సమావేశం

### అదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం ప్రజాప్రతినిధుల హాజరు

**హైదరాబాద్ :** ఉమ్మడి జిల్లాల వారిగా ఆర్టీసీ సమస్యల పై మూడవ రోజు ఆదిలాబాద్, కరీంనగర్ , ఖమ్మం జిల్లాల ప్రజా ప్రతినిధుల ముఖాముఖి సమావేశం మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించారు ఉమ్మడి జిల్లాల వారిగా తమ నియోజకవర్గాల్లో కొత్త బస్సులు, కొత్త రూట్లు , బస్ స్టేషన్ ల అభివృద్ధి , బస్ ల హాల్టింగ్,బస్ డిపో ల అవసరాలు టాయిలెట్స్ నిర్మాణాల తదితర వాటిపై ముఖాముఖి సమావేశంలో ఎమ్మెల్యేలు వినతి పత్రాలు సమర్పించారు. మహా లక్ష్మీ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండడంతో నియోజకవర్గాల వారిగా కావాల్సిన మౌలిక

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com